సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

సోమవారం, ఏప్రిల్ 29, 2024

డిజిటల్






# మండుతున్న ఎండలు

## అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 45.4 డిగ్రీలు!

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్నానికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదురోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ పరిస్థితులు ఉంటాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది. ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక-జెడ్ (ములుగు) 45.1, పాన్గల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది.

సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

- తెలంగాణ ప్రభ, హైదరాబాద్


## రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల
పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు
స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల
వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..
ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు
ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342




## కేరళకు చెందిన సైబర్ నేరగాళ్ల అరెస్ట్

2లో



## వేడుకగా శ్రీమదేలయ్య మడేళ్లమ్మ కల్యాణోత్సవం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మడేలయ్యా మడేలమ్మ లో కళ్యాణోత్సవం ఆదివారం కన్నుల పండుగ గా జరిగింది. రజక సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటికి బోనమెత్తారు. వారివారి ఇంటి నుంచి గ్రామ దేవత పోచమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు తీశారు. అక్కడి నుంచి శ్రీమడేలయ్యా మడేలమ్మ ఆలయం వరకు ఊరేగింపు తీశారు. అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయి, బండారి బాల్ రెడ్డి రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ మహోత్సవం

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు తులా ఉమా,ఎంపీపీ పడిగల మానస రాజు,మండల అధ్యక్షులు గజాబింకర్ రాజన్న, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్ ,నేరల్ల ప్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్, లావణ్య ఆంజనేయులు, కోడి అంతయ్య, రవీందర్, బండి జగన్ పాల్గొన్నారు.



## వినోద్‌కుమార్‌ను గెలిపించుకోవాలి

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** గులాబీ సైన్యం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. ఎల్లారెడ్డి పేట లో ఆదివారం పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, ఎంపిటిసిలు పందిర్ల నాగరాణి పర్శరాములు, ఎనగందుల అనసూయ నర్సిములు మండల మహిళా అధ్యక్షురాలు అప్సర ఉన్నిసా అజ్జు తో కలిసి అన్ని వార్డుల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ ఓట్ల ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలి అని అభ్యర్తిస్తున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నర్సింహారెడ్డి, ఎడ్ల లక్ష్మణ్, బాధ రమేష్, బందారపు బాల్ రెడ్డి, దూస శ్రీను, కోడిమోజు దేవేందర్,శ్యామ మంజుల,గడ్డమిది లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కేరళకు చెందిన సైబర్ నేరగాళ్ల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన కోరుట్ల సీఐ సురేశ్‌బాబు



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కేరళకు చెందిన ఐదుగురు వ్యక్తులు సైబర్ నేరాలుకు పాల్పడిన వారిని అరెస్టు చేసినట్టు కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ కోరుట్ల పట్టణానికి చెందిన బాశెట్టి శంకరయ్య , సారిక వర్మ పేరుతో శంకరయ్య తోటి మీ యొక్క ఆధార్ కార్డు అక్రమంగా వాడుకున్నందున ముంబైలో మీ మీద కేసు నమోదు అయినదని మీ ఆధార్ కార్డు మనీలాండరింగ్ కేసులో లింకు అయినదని దీనిపై విచారణ జరుగుతుందని ఒక సుప్రీంకోర్టు ఫేక్ నోటీసు పంపి శంకరయ్యను భయభ్రాంతులకు గురిచేసి మీ యొక్క అకౌంట్లోనే డబ్బులు మా అకౌంట్ కు పంపితే వాటిని పరిశీలించిన తర్వాత మీ యొక్క డబ్బులు తిరిగి పంపిస్తామని చెప్పడం జరిగిందని. ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాలని చెప్పగా నిజమని నమ్మిన శంకరయ్య నవంబర్ 2023 సంవత్సరంలో వివిధ అకౌంట్లో మొత్తం 3,23,65000 రూపాయలను పంపించారని మరోసారి కోటి రూపాయలు పంపిస్తే నీ యొక్క కేసు దర్యాప్తు పూర్తవుతుందని, కేసు దర్యాప్తు పూర్తి అయిన తర్వాత శంకరయ్య అమౌంట్ మొత్తాన్ని తిరిగి పంపిస్తామని సైబర్ నేరగాళ్లు చెప్పడంతో శంకరయ్య మరోసారి కోటి రూపాయలు పంపించారని మొత్తం 4,23,65000 రూపాయలు శంకరయ్య పంపారని తెలిపారు. శంకరయ్య లాప్టాప్ స్క్రీన్ ను షేర్ చేయాలని కోరగా శంకరయ్య లాప్టాప్ స్క్రీన్ షేర్ చేయగా సైబర్ మోసగాళ్లు శంకరయ్య యొక్క లాప్టాప్ ను యూస్ చేసి శంకరయ్య అకౌంట్ లో 20 సంవత్సరాల గల షేర్స్ ఉన్నాయని వాటిని కూడా విత్ డ్రా చేసి పంపాలని సైబర్ నేరగాళ్లు శంకరయ్యను కోరడం జరిగిందని తెలిపారు. 20 సంవత్సరాల షేర్స్ తో మీకేం సంబంధం అని శంకరయ్య అడగగా దానితో సైబర్ మోసగాళ్లు రెస్పాన్స్ ఇవ్వడం ఆపేశారని, సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయానని తెలుసుకున్న శంకరయ్య నవంబర్ 27 2023 కోరుట్ల పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. శంకరయ్య తన అకౌంట్ నుండి మేజర్ గా ఎనిమిది అకౌంట్లకు తన డబ్బులు పంపించారని ఆ యొక్క ఎనిమిది అకౌంట్లో నుండి అందాజ 200 అకౌంట్లకు సైబర్ నేరాగాలు ఆ యొక్క డబ్బులని పంపించడం జరిగిందని తెలిపారు.

దీనితో సైబర్ నేరగాల ఆట కట్టించడానికి జగిత్యాల ఎస్.పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, సైబర్ క్రైమ్ రంగారెడ్డి డి.ఎస్.పి ఆధ్వర్యంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్, జగిత్యాల సైబర్ క్రైమ్ వింగ్ లో పనిచేసే కానిస్టేబుల్ మహేష్, మేడిపల్లి కానిస్టేబుల్ చంద్రశేఖర్, కోరుట్ల కానిస్టేబుల్ సంతోష్ లతో ఒక టీం ని ఏర్పాటు చేసి ఈ కేసులో కొంత డబ్బు కేరళ రాష్ట్రంలోని కొంతమంది అకౌంట్లో జమ అయిందని గుర్తించి ఈ టీం ను కేరళకు పంపించడం జరిగిందని తెలిపారు. కేరళకు చెందిన షౌకత్ అలీ, బాసిత్, అజ్మల్, కమ్రుద్దీన్, అక్బర్ సిద్దికి లను కేరళలో అరెస్టు చేసి అక్కడి కోర్టు నందు హాజరు పరిచి అక్కడి నుండి స్థానిక కోర్టులో హాజరు పరిచిన అనంతరం కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

ఇందులో ఇన్వాల్వ్ అయినా ప్రతి ఒక్కరిని గుర్తించి, పట్టుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నబడునని తెలిపారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సైబర్ క్రైమ్ డిఎస్పి రంగారెడ్డి, కోరుట్ల సీఐ సురేష్ బాబు, మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్, జగిత్యాల సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ మహేష్, మేడిపల్లి కానిస్టేబుల్ చంద్రశేఖర్, కోరుట్ల కానిస్టేబుల్ సంతోష్ లను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు. ఇలాంటి నేరాలే కాకుండా కొత్త కొత్త పద్ధతులతో సైబర్ నేరాలు జరుగుతున్నాయి కావున ప్రజలందరూ గమనించి తగు జాగ్రత్తలు వహించి ఇట్టి నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు యువత పనిచేయాలి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మం డల కేంద్రంలోని అంబేద్కర్ సంఘ అధ్యక్షు లు గైని వీరేందర్ ఆధ్వర్యంలో 133వ అంబే ద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పంచశీల గీతం ఆలపించి జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత పనిచేయాలని ఆయన యు వతకు కోరారు. అంబేద్కర్ రచించిన రా జ్యాంగంలోని హక్కులను అనుగుణంగా న డుచుకోవాలని బహుజన బిడ్డలందరికీ తెలియజేశారు. ఏప్రిల్ నెలలో అంబేద్కర్ జ యంతితో పాటు మహానీయుల జయంతులను గ్రామాలలలో మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించుకుంటారని ఆయన తెలిపారు. లెజెండ్ డీజే అంబేద్కర్ పాటలతో అంగరంగ వైభవంగా విధుల గుండా అంబేద్కర్ ర్యాలీని నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గంధపురాజు, ధనరాజ్, అంబేద్కర్ సంఘ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు క్యాషియర్ సభ్యులు ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చల ప్రతిష్ఠ మహోత్సవం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సాయిరాం పుర కాలనీలోని భక్తఆంజనేయ స్వామి దేవాలయంలో సీతా రామచంద్ర మరియు పంచముఖ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల చల ప్రతిష్ట మహోత్సవం ఆదివారం నాడు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా పుణ్యాహవాచనం, గౌరి, గణపతి పూజ, సర్వతో భద్ర మండల, యోగిని, వాస్తు, నవగ్రహ, కలశ స్థాపన మరియు జల, పుష్ప, దాన్య, శయ్యాధి వాసలు అదేవిదంగా స్థాపిత దేవతా హోమాలు,సీతా రాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కమీటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమీటీ సభ్యులు దురిశెట్టి సత్య నారాయణ, ప్రశాంత్, కిరణ్ కంచె కుమార స్వామి, విలాసాగర్ రవి, పెడిమల్ల రాజు, నడిగడ్డ రాజు, మనోహర చారీ, రాజేంద్ర ప్రసాద్, ప్రభు, భక్తులు పాల్గొన్నారు.





## జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో పురాని పెట్ సన్ రైస్ తైక్వాండో అకాడెమీలో జరిగిన జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గంను 2024 నుండి 2028 సంవత్సర కాలానికి ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు అబ్జర్వర్ గా తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ నుండి జిల్లపల్లి వెంకటస్వామి మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అడ్వకేట్ పల్లికొండ గంగాధర్ వ్యవహరించారు. ఈ ఎన్నికలకు జగిత్యాల జిల్లాలోని తైక్వాండో కు చెందిన వివిధ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ గా మంచాల కృష్ణ, నూతన ప్రెసిడెంట్ గా కోల గంగారావు , జనరల్ సెక్రెటరీగా గాదె సంతోష్ , కోశాధికారిగా గందె శ్రీనివాస్ ,వైస్ ప్రెసిడెంట్లుగా డాక్టర్ కె భీమేశ్వర్ , నావనంది రమేష్, ఎండి యాసిన్ సెక్రటరీగా ఎండి సోయబ్ సిద్దిక్ ,జిలా మహేందర్ ,ఎండి సలావుద్దీన్ బీసీ మెంబర్ గా ఎన్ శ్రీనివాస్ ,జి రాంప్రసాద్ , బి భాస్కర్, ఏ శివకృష్ణ అథ్లెటిక్ మెంబర్ కే ధరనిధర్ ఎన్నుకోవడం జరిగింది. కోరుట్ల కి చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్, జనరల్ సెక్రెటరీ నావనంది రమేష్, మెట్ పల్లి కి చెందిన తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం డి యాసిన్ లు జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులు అయ్యారు.


### కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిశాలను ప్రకటించడంతో

# బీజేపీ, బీఆర్ఎస్‌కు వణుకు

**సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టండి**

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా వెలిశాల రాజేందర్రావును ప్రకటించగానే బిజెపి అభ్యర్థి బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ రావు అసహనానికి గురి అవుతున్నారని, ఆవాకులు చెవాకులు ఫేలుతున్నారని సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడారు. 10 సంవత్సరాల పరిపాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఒరుగ బెట్టింది ఏం లేదని, అప్పుల పాలు చేసి ఆగమాగం చేసిందని ఆయన విమర్శించారు. 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు చేసుకున్నారన్నారు.


తంగళ్ళపల్లి, ముస్తాబాద్ గంభీరావుపేట మండలంలో 29న రోడ్ షో కార్యక్రమం, వీర్నపల్లి మండల కేంద్రంలో ఉదయం 7గంటలకు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు, ఉదయం 11 గంటలకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రోడ్ షో కార్యక్రమాలు ఉంటాయని మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి లతో పాటు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, ఆయా మండలాల మండల అధ్యక్షులు , అనుభంద సంఘాల అధ్యక్షులు పాల్గొంటారని ఆయన తెలిపారు.






## పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఆదివారం ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో మునిగల అంజయ్య సమక్షంలో నిర్వహించిన పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవం లో ప్రభుత్వ విప్,వేములవాడ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పుర్మాని మంజుల లింగారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోర రాజు, రాజన్న సిరిసిల్ల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు), సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క శేఖర్, నగరం సత్యనారాయణ రెడ్డి, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, కటకం రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## డిచ్‌పల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**భార్య మృతి, భర్తకు గాయాలు**

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మట్ట దీప్తి (45) నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించింది. బొప్పాపూర్ గ్రామానికి చెందిన మట్ట సురేష్ రెడ్డి (50) తన భార్య దీప్తి (45) కూతురు సమీక్ష (15) లు హైదరాబాదులో నివాసమై ఉంటున్నారు. నిర్మల్ జిల్లాలో బంధువులు బోనాల పండుగా చేసుకోవడంతో ఈ పండుగా కార్యక్రమంలో పాల్గొనడానికి ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి సురేష్ తన భార్య దీప్తితో కలిసి నిర్మల్ జిల్లాకు కారులో వేళుతుండగా డిచ్‌పల్లి వద్ద కారు రోడ్డు ప్రమాదానికి గురైంది దీంతో సురేష్ రెడ్డి భార్య దీప్తి అక్కడికక్కడే మరణించగా సురేష్ రెడ్డి కి గాయాలయ్యాయి. డిచ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## మోదీ మూడోసారి ప్రధాని

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** కమలం పువ్వుకు ఓట్లు వేయాలని ఎల్లారెడ్డిపేట మండలం లో వెంకటాపూర్ ,నారాయణపురం ,రాగట్లపల్లి ,పదిర ,హరిదాస్ నగర్ తదితర గ్రామాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ,నాయకులు పాల్గొని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అనే నినాదంతో ఇంటింటికి తిరుగుతూ కమలం గుర్తు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు .బండి సంజయ్ ని రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు .ప్రచార కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ,ఇంచార్జ్ రాజిరెడ్డి, బుగ్గరెడ్డి ,బంధారపు లక్ష్మారెడ్డి ,దేవేందర్ రెడ్డి ,కిరణ్ నాయక్ ,మినహాజ్ ఖాన్ ,లక్ష్మారెడ్డి, మేడిశెట్టి బాలయ్య ,గుర్రాల రాజు ,గడ్డం రవి ,చల్ల సత్యం రెడ్డి ,రామచందర్ రెడ్డి, మధు ,బోనాల సాయి, నంది నరేష్, సంజీవరెడ్డి, కృష్ణ హరి , గణేష్ ,సంజీవ రెడ్డి, స్వామి ,దేవయ్య, సాగర్ ,శ్రీకాంత్ ,బాలాగౌడ్ , ఆంజనేయులు , మధు , లక్ష్మణ్ , ప్రకాష్ , ప్రశాంత్ , రవి , కరుణాకర్ రెడ్డి , నర్సయ్య, వేణు, రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పాటల సీడీ ఆవిష్కరణ

**హాజరైన కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ అభ్యర్థి జీవన్ రెడ్డి, జువ్వాడి కృష్ణారావు, ముత్యాల సునీల్‌రెడ్డి**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ లో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల కోసంపాటల సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు అంతకుముందు మాట్లాడిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ రానున్నట్లు తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న సీనియర్ నాయకుడు తాటిపర్తి జీవన్ రెడ్డికి నిజామాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలోని కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ నుండి అత్యధిక మెజారిటీ వస్తుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సిడిని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో రచయిత తెలుకంటి గంగాధర్ రచన గానం చేశారు. ఈ ఆవిష్కరణ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బుస రాజేష్, అజయ్, బద్దం గౌతంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్‌లోకి మాజీ సర్పంచ్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని యాద్గర్ పూర్ గ్రామంలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రంగా గౌడ్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.